

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు. సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 150 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : ( 11 - 06 - 2023 ) | పేజీలు : 9

## జనస్వరం ఈ - పేపర్ 150 సంచికలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా పాఠకులకు, వీక్షకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# రాజకీయ విప్లవ శంఖారావం వారాహి

*** జనసేన జెండా పట్టి వారాహి వెంట నడుద్దాం**

*** చారిత్రాత్మక ఘట్టంలో భాగస్వాములవుదాం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పు కోసం శంఖారావం మోగించడానికి బయలుదేరుతోంది వారాహి. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు చేపట్టనున్న వారాహి యాత్ర రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించబోతోంది. జన సైనికులు, వీర మహిళలు, నాయకులు, జనసేన శ్రేణులు సమష్టిగా, సమాలోచనలతో వారాహి యాత్రను విజయవంతం చేస్తారని ఆశిస్తున్నానంటూ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులకు సంబంధించి ప్రజల్లో ఆలోచనాత్మకమైన చైతన్యం పెరుగుతోంది. ప్రజలు కలిసి మెలసి జీవించే వాతావరణాన్ని కల్పించడానికి ఏర్పడిన రాజకీయం అనే పదాన్ని అడ్డం పెట్టుకొని కులాలుగా, మతాలుగా, ప్రాంతాలుగా, వర్గాలుగా విడదీస్తూ ఒక్కో పార్టీ, ఒక్కో నాయకుడు వారికి ఇష్టమొచ్చిన రీతిలో వాడేసుకుంటున్నారు. రాజకీయం అంటే అసలు నిర్వచనాన్ని అమలు చేయడానికి, ప్రజలంతా కలిసి మెలిసి జీవించే వాతావరణాన్ని సృష్టించడమే వారాహి యాత్ర ప్రధాన ధ్యేయం. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అనిశ్చిత పరిస్థితుల నుండి గట్టెక్కాలంటే జనసేన పాలన రావాల్సిందే అనే ఆశాభావంతో రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ఇంకా అనేక వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారు. పవన్ కళ్యాణ్ గారు ఒక వ్యక్తిగానే వేలాదిమందికి ఆపన్నహస్తం అందిస్తున్న విధానాన్ని ప్రత్యక్షంగా చూస్తున్న ప్రజలు ఆయనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అనే శక్తిని అందజేస్తే ఇంకెంతో మందికి ఉపయోగకరమైన సేవలు అందిస్తారు అనే భావన ప్రజల్లో బలంగా నాటుకుంది. ప్రజాధనం ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా, అప్పులను అదుపు చేసి, అభివృద్ధి బాటలు వేయగల సమర్థత నిబద్ధత గల నాయకుడు, నిజాయితీ పరుడు పవన్ కళ్యాణ్ గారు మాత్రమే అన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉన్నది. రాజకీయాల్లో, రాష్ట్ర పరిపాలన విధానాల్లో ఖచ్చితమైన జవాబుదారీతనం జనసేనతో మాత్రమే సాధ్యం అవుతుందనేది మేధావి వర్గాల అభిప్రాయం.



పవన్ కళ్యాణ్ గారు అన్ని ఆటు పోట్లను తట్టుకొని పదేళ్లుగా పార్టీని నడిపిస్తున్న నాయకత్వ పటిమతోనే రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపించగలరు. పవన్ కళ్యాణ్ గారికి మద్దతుగా జనసేన జెండా పట్టి వారాహి వెంట అడుగులు వేద్దాం.. చారిత్రాత్మక ఘట్టంలో భాగస్వాములవుదాం అని నాగబాబు పేర్కొన్నారు.

గిరిజన ప్రజల్లో చైతన్యం కలిగించడమే జనసేన కర్తవ్యం 3
వైసీపీ దాడులకు ప్రజాస్వామ్య పద్ధతిలోనే దండయాత్ర చేస్తాం 4
కరెంటు చార్జీల మోతలు మాకొద్దు – జగన్ ప్రభుత్వం మాకొద్దు 7
ప్రజా సమస్యల బాట పట్టిన ఏలూరు జనసేన 9

## నిర్విరామంగా " ఇంటింటా జనసేన "



**అనంతపురం ( జనస్వరం ) :** అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో "ఇంటింటా జనసేన" కార్యక్రమం అనంతపురం నియోజకవర్గంలో ఎర్నెల కొట్టాలు (ఎమ్.జి) కాలనీ నందు శుక్రవారం అనంతపురం నియోజకవర్గ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో.. ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది.

## మానవత్వాన్ని చాటిన గుడివాడ జనసైనికులు



**గుడివాడ ( జనస్వరం ) :** కన్న కూతురు చనిపోవడంతో ఒంటరి అయిన అవ్వ.. ఆ అవ్వ పూర్తి బాధ్యత తీసుకుని ఆశ్రమంలో చేర్చడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ(Rk) మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో గుడివాడ పట్టణంలో అనేక సేవా కార్యక్రమలు చేస్తున్న మమ్మల్ని అక్కడ ఉన్న స్థానికులు ఆ ఒంటరిగా ఉన్న అవ్వ గురించి సమాచారం అందజేయగా వెంటనే స్పందించి ఆ అవ్వ పూర్తి బాధ్యత తీసుకుని ఆశ్రమంలో చేర్పించడం జరిగింది. స్థానికులు ఈ విషయాన్ని తెలుసుకొని జనసైనికులను అభినందిస్తున్నారు.

## జనంలోకి జనసేన కార్యక్రమం



**వైజాగ్ ( జనస్వరం ) :** వైజాగ్ ఉత్తర నియోజకవర్గంలో జనంలోకి జనసేన కార్యక్రమం శనివారం తుమ్మల త్రినాధ్, చింతల వెంకట రమణల ఆధ్యర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఉత్తర నియోజక వర్గ ఇంచార్జి పసుపులేటి ఉషా కిరణ్ 45వ వార్డ్ లక్ష్మీ నారాయణ పురం, లెప్రసీ కాలనీలో ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ ఆశయాలను సిద్ధాంతాలను తెలియచేసి, స్థానికంగా వున్న సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# కళ తప్పిన వైఎస్సార్ జల కళ!

***ఉచిత బోర్ల తవ్వకంలో చతికిలపడ్డ ప్రభుత్వం**
***బిల్లులు చెల్లించకపోవడంతో బోర్ల తవ్వకాలు నిలిపివేసిన కాంట్రాక్టర్లు**
*** తాజాగా మరోసారి టెండర్లు పిలిచిన సర్కార్**
*** ఎన్నికల స్టంటే అని పెదవి విరుస్తున్న రైతులు**

త్వరలో మీ రైతు ప్రభుత్వం అధికారంలోకి రాబోతోంది. మనందరి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చిన్న, సన్నకారు రైతులందరికీ ఉచితంగా బోర్లు తవ్వించడంతోపాటు, ఉచితంగా మోటార్లు బిగించి, ఉచితంగా విద్యుత్ కనెక్షన్ కూడా ఇస్తామంటూ 2019 ఎన్నికలకు ముందు, ఆ తరువాత జగన్ రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఆర్భాటంగా పథకం ప్రారంభించారు. నాలుగేళ్లు గడచినా ఆశించిన స్థాయిలో అడుగు ముందుకు పడలేదు. మరో ఏడాదిలో ఎన్నికలు రానున్న వేళ ప్రభుత్వం బోర్ల తవ్వకాలకు మళ్లీ టెండర్లు పిలిచి ఇప్పుడు ఆర్భాటం చేస్తోంది. వేసవి కాలం మొత్తం వదిలేసి వర్షాకాలం సమీపిస్తుండగా టెండర్లు ఆహ్వానించారంటేనే వైఎస్ఆర్ జలకళ పథకం అమలుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అర్థం అవుతోంది. ఇది మరో ఎన్నికల స్టంట్ ఏమోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

***సిద్ధమైన బోర్లు 25 మాత్రమే**

2019 ఎన్నికల ముందు, ఆ తరువాత చిన్న, సన్నకారు రైతులందరికీ ఉచితంగా బోర్లు, విద్యుత్ కనెక్షన్ తో పాటు, మోటార్లు కూడా అందిస్తామని అప్పటి ప్రతిపక్షనేత, ప్రస్తుత సీఎం జగన్ రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే పథకాన్ని5 ఎకరాల్లోపు రైతులకు పరిమితం చేయడంతోపాటు, కనీసం మూడెకరాలు ఒకే చోట ఉండాలనే నిబంధన పెట్టారు. దీంతో చాలా మంది రైతులకు ఈ పథకం వర్తించలేదు. అయినా 2,30,758 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం 2 లక్షల బోర్లు తవ్వించేందుకు సిద్దమంటూ ప్రకటించింది. ఇందుకుగానూ ప్రతి నియోజకవర్గానికి ఒక రిగ్గును ఏర్పాటు చేస్తున్నట్టు 2020 సెప్టెంబరు 28న సీఎం జగన్ రెడ్డి వైఎస్ఆర్ జలకళ పథకం ప్రారంభ కార్యక్రమంలో చెప్పారు. అయితే గడచిన నాలుగేళ్లలో తవ్విన బోర్లు 21150 మాత్రమే. అంటే పథకం ప్రారంభించిన 32 మాసాల్లో నెలకు సగటున 660 బోర్లు తవ్వారు. ఇదే విధంగా ముందుకెళితే ఇంకా మిగిలిపోయిన 1,78,850 బోర్లు తవ్వేందుకు 22 సంవత్సరాలు పడుతుంది. గడచిన 32 మాసాల్లో తవ్విన బోర్లు 21150 కాగా అందులో మోటార్లు బిగించి సిద్ధం చేసినవి కేవలం 25 మాత్రమే కావడం గమనార్హం.



***బిల్లులు ఇవ్వకపోవడంతో చేతులెత్తేసిన కాంట్రాక్టర్లు**

నాలుగేళ్లలో రూ.2340 కోట్లు ఖర్చు చేసి 2 లక్షల బోర్లు ఉచితంగా తవ్విస్తామని 2019 ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే ఆ విషయం మరచిపోయారు. 2020 నుంచి బోర్లు తవ్విన కాంట్రాక్టర్లకు సరిగా బిల్లులు చెల్లించకపోవడంతో గత ఏడాది ఏప్రిల్ నుంచే బోర్ల తవ్వకం నిలిపివేశారు. బోర్లు తవ్వే కాంట్రాక్టర్ల టెండర్ గడువు ముగియడంతో తాజాగా మరోసారి టెండర్లు పిలిచారు. వ్యవసాయ భూముల్లో బోర్ల తవ్వకాలకు సహజంగా నవంబరు నుంచి మే చివరి వరకు అనుకూలంగా ఉంటుంది. వేసవి కాలం చేయాల్సిన ఈ పనులను ఇప్పటి దాకా గాలికొదిలేసి, వర్షాకాలం ప్రారంభం కాగానే టెండర్లు పిలిచారు. అసలు ప్రభుత్వానికి జలకళ పథకం అమలు చేసే ఉద్దేశం ఉందా అనే అనుమానం కలుగుతోంది. కేవలం ఎన్నికల్లో రైతులను మరోసారి మోసం చేసేందుకు వేస్తున్న ఎత్తుగా అనుమానించాల్సి వస్తోంది. వర్షాకాలం పొలాల్లోకి బోరు యంత్రాలు వెళ్లే అవకాశం లేదు. బోర్లు వేయాలంటే మరో నాలుగైదు నెలలు వేచి చూడాల్సిందే. ఆ తరవాత ఎన్నికల హడావుడి మొదలవుతుంది. ఆ గందరగోళంలో కాంట్రాక్టర్లు బోర్లు తవ్వించే అవకాశం అంతగా ఉండదేమో.

***విద్యుత్ కనెక్షన్ ఖర్చు రైతులే భరించాలట....**

బోర్ల తవ్వకమే నత్తనడకను తలపిస్తోంది. తవ్విన బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు అసలు ప్రభుత్వం నిధులే విడుదల చేయలేదు. గడచిన మూడేళ్లలో ప్రభుత్వం తవ్వించిన 21 వేల బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేందుకు కనీసం రూ.1000 కోట్లు ఖర్చవుతుంది. అయితే ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విదల్చకపోవడంతో జలకళ పథకం ఎక్కడ వేసిన గొంగళి

## ఎడిటోరియల్

అక్కడే అన్న చందంగా తయారైంది. ఒక్కో బోరుకు కరెంటు సదుపాయం కల్పించేందుకు రూ.5 నుంచి రూ.10 లక్షలు ఖర్చువుతుందని విద్యుత్ ఇంజనీర్లు చెబుతున్నారు. ఈ మొత్తాన్ని రైతులే భరించాలని ప్రభుత్వం ప్రకటించడంతో సన్న చిన్నకారు రైతులు ఆందోళన చెందుతున్నారు. జలకళ పథకం వెలుగు నింపుతుందని రైతులంతా భావించారు. చివరకు చీకట్లే మిగిలాయని రైతులు వాపోతున్నారు.

***సీఎం సొంత జిల్లాలోనూ ఇదే తీరు**

సీఎం జగన్ రెడ్డి సొంత జిల్లాలోనూ జలకళ పథకం ఒక అడుగు ముందుకు, మూడు అడుగులు వెనక్కు అన్న చందంగా తయారైంది. ఉమ్మడి కడప జిల్లాలో 16,606 మంది రైతులు బోర్ల కోసం దరఖాస్తు పెట్టుకున్నారు. తవ్విన బోర్లు మాత్రం కేవలం 1130 మాత్రమే. సీఎం సొంత జిల్లాలోనే పరిస్థితి ఇంత అధ్వానంగా తయారైతే, ఇక మిగిలిన జిల్లాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. శ్రీకాకుళంలాంటి వెనకబడ్డ జిల్లాల్లో అయితే కనీసం వెయ్యి బోర్లు కూడా తవ్వలేదని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. వైఎస్ఆర్ జలకళ పథకం అమల్లో మొదటి నుంచి ప్రభుత్వం చిత్తశుద్ధి చూపలేదు. ఒక్కో బోరు తవ్వడం, విద్యుత్ సదుపాయాలు, పంపుసెట్ ఏర్పాటు చేసేందుకు కనీసం రూ.7 లక్షలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అంటే 2 లక్షల బోర్లు తవ్వి, అన్ని సదుపాయాలు కల్పించి, మోటార్లు బిగించేందుకు కనీసం ప్రభుత్వం రూ.14000 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. కనీసం ఏటా రూ.3000 కోట్లు ఖర్చు చేస్తే ఐదేళ్లలో అనుకున్న లక్ష్యం చేరుకునే అవకాశం ఉంది. ప్రభుత్వం గడచిన నాలుగేళ్లలో పట్టుమని రూ.1000 కోట్లు కూడా ఖర్చు చేసిన పాపాన పోలేదు. దీంతో బిల్లులు రాక బోర్ల తవ్వకాలను కూడా కాంట్రాక్టర్లు మధ్యలోనే నిలిపేశారు.

***స్పందించని గుత్తేదారులు**

నాలుగేళ్ల నుంచి వైఎస్ఆర్ జలకళ పథకాన్ని అటకెక్కించిన ప్రభుత్వం తాజాగా మరలా టెండర్లు పిలిచింది. వర్షాకాలం వచ్చిన తరవాత టెండర్లు పిలవడంలో ఆంతర్యం అర్థం చేసుకోవచ్చు. పథకం అమలు చేస్తున్నట్టు మభ్య పెట్టడానికి తప్ప, వర్షాకాలంలో అడుగు ముందుకు పడే అవకాశం లేదు. వర్షాకాలం తరవాత ఎన్నికల హడావుడి మొదలవుతుంది. చివరి ఏడాది పనులు చేస్తే బిల్లులు వచ్చే అవకాశం తక్కువ. మరలా ఇదే ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే, ఇక బిల్లులు రావడం మరింత కష్టం అవుతుంది. అందుకే ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించినా కాంట్రాక్టర్లు స్పందించడం లేదని తెలుస్తోంది.

- జనసేన అస్త్ర ఆప్







# గ్రామీణ కళాకారుల పట్ల మాకినీడి శేషుకుమారి ఔదార్యం..!



పిఠాపురం ( జనస్వరం ) : నియోజకవర్గంలోని బి. కొత్తూరు గ్రామానికి చెందిన గ్రామీణ కళాకారుల ప్రోత్సాహంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి మాకినీడి శేషుకుమారి గ్రామీణ కళాకారులకు తీన్మార్ వాయిద్య పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువకులను ప్రోత్సహించాలనే ఆశయంతో బి.కొత్తూరు యువకులకు తీన్మార్ వాయిద్య పరికరాలు అందజేయడం జరిగిందని తద్వారా, నిరుద్యోగులుగా ఉన్న వారికి ఎంతో కొంత ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోపు సురేష్, దొడ్డు రాంబాబు, కోరాడ సత్తిబాబు, అకేటి స్వామి, దొడ్డి బాబ్జి, దమ్మేటి రాజేష్, రౌతు శివ బాబు, కంద సోమరాజు, నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## వారాహి యాత్ర స్టిక్కర్లు, వాల్ పోస్టర్లు, పాంప్లెట్లు ఆవిష్కరించిన కందుల దుర్గేష్



పిఠాపురం ( జనస్వరం ) : తుని పట్టణంలో శ్రీ సాయి శ్యామల ఫంక్షన్ హాలు నందు శనివారం జరిగిన జనసేన కార్యకర్తలు సమావేశం అనంతరం పిఠాపురం నియోజకవర్గం నందు జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ చేపడుతున్న వారాహియాత్రకు సంబంధించిన జ్యోతుల శ్రీనివాసు ప్రింటింగ్ చేయించిన స్టిక్కర్లను, వాల్ పోస్టర్లులను, పాంప్లెట్లను, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, రాష్ట్ర జనసేన పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి బొణబోయిన శ్రీనివాసు యాదవ్, రాష్ట్ర జనసేన కార్యదర్శి తాతాంశెట్టి నాగేంద్ర కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన కార్యదర్శి వంగలపూడి నాగేంద్ర, జిల్లా జనసేన సహయ కార్యదర్శి పలెవల నాగ లొవరాజు, చోడిశెట్టి గణేష్, దొడ్డిపట్ల సూర్య చంద్ర, నల్లల రాజు, వీర్ల శ్రీను, అల్లం దొరబాబు, దమ్ము, ఎం. సత్తిబాబు, ఉలవకాయల వీరబాబు, పేకేటి వెంకటరమణ, జ్యోతులు గోపి, జ్యోతుల శివ, ఆకుల ముక్తేశ్వరరావు, అల్లం కిషోర్, కొలా నాని, జీలకర్ర బాను తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రజల్లో చైతన్యం కలిగించడమే జనసేన కర్తవ్యం



పాడేరు ( జనస్వరం ): పెదబయలు మండలం, నిమ్మగుంట గ్రామంలో గిరిజన సాంప్రదాయ ఇటుకల పండగ సందర్భంగా వాలీబాల్ మెగాటోర్నీ నిర్వహించడం జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరైన పెదబయలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు జాగరపు పవన్ కుమార్ మరియు మండల స్థాయి నాయకులకు నిమ్మగుంట గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ మన సాంప్రదాయ గిరిజన పండగల్లో మన సంస్కృతి ఆచార వ్యవహారాలు స్పష్టంగా కనిపిస్తోంది. మా వంతుగా జనసేన పార్టీని బలోపేతం చేస్తూ నిరంతరం ప్రజలకు పారదర్శక రాజకీయాలు గురించి చెప్తూ గిరిజన ప్రజల్లో చైతన్యం కలిగించడమే మా కర్తవ్యంగా భావిస్తాం. అవాంతరాలు రాని కానీ ఆశయంలో మార్పులేదు? మీ గ్రామస్తులు మాపై చూపిన అభిమానానికి మీకు కృతజ్ఞతలు. అలాగే రాష్ట్రక్షేమము కోరే గిరిజనులుగా మీరు చైతన్యం కావాలంటే మార్పుకోరుకునే రాజకీయాలు అవసరం అందుకు నిబద్ధత, నీతివంతమైన ఆలోచన విధానంతో జనసేన పార్టీ ఎప్పటికి ముందుంటుంది. ఇకపై ఈ గ్రామ ప్రజలు ప్రతి కష్టసుఖల్లోనూ మా భాగస్వామ్యం ఉంటుందని గ్రామస్తులకు తెలియజేసారు. ఈ సందర్భంగా వాలీబాల్ టోర్నీలో విజేతలకు ప్రధమ బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఇటుకల పండుగ ఉత్సవాలకు జె. కళ్యాణ్, కె. చిన్నయ్య, పి. రాజు, కె అప్పారావు, బాబులు హాజరయ్యారు.

## జగన్నాథుని రథం కోసం హిందూ పరిరక్షణ సమితి నిరసన దీక్ష..!

పార్వతీపురం ( జనస్వరం ) : జగన్నాధుని రథం కోసం హిందూ పరిరక్షణ సమితి పార్వతీపురం పట్టణంలోని జగన్నాథ స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం నిరసన దీక్షలు చేపట్టింది. ఈ సందర్భంగా ఆ సమితి సభ్యులు గొర్లి చంటి, అల్లూరి ఆనంద్, తాళ్లపూడి సంతోష్, గొర్లి అంజి, కోరాడ హేమంత్, మండల శరత్ కుమార్, పాటి శ్రీనివాసరావు, నెయ్యిగాపుల సురేష్, రాజాన రాంబాబు, సిరిపురపు గౌరీ శంకర్ తదితరులు మాట్లాడుతూ.. గత మూడేళ్లుగా పార్వతీపురం పట్టణంలో ఏటా జరిగే జగన్నాథ స్వామి రథయాత్రకు రథం లేకుండా నిర్వహిస్తూ హిందూ మనోభావాలు దెబ్బతీసేలా దేవాదాయ శాఖ అధికారులు ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒడిశా తర్వాత ఘనంగా నిర్వహించే పార్వతీపురం జగన్నాధుని రథయాత్రకు రథం లేకపోవడం పార్వతీపురం పట్టణానికి వినాశనం దాపురిస్తుందని భయాందోళనలు వ్యక్తం చేశారు. గత ఏడాది రథం కోసం నిరసన చేపడితే వచ్చే ఏడాదికి సిద్ధం చేస్తామని అప్పట్లో అధికారులు హామీ ఇచ్చి తప్పించుకున్నారన్నారు. ఏడాది గడిచినా ఇప్పుడు మళ్లీ సమయం చాలదంటూ దాటవేత మాటలు ఆడుతున్నారన్నారు.




హిందూ పండగల ఆచార సాంప్రదాయాలను మంట గొలిపేలా అధికారులు ప్రవర్తించడం బాధాకరమన్నారు. ఆలయానికి ఆస్తులు ఉన్నప్పటికీ ఆదరణ లేదన్నారు. ఆలయానికి ఉన్న షాప్స్ ఓపెన్ ఆక్షన్ పెట్టాలన్నారు. ఆలయానికి కరెంటు లేకపోవడంతో పాటు పరిసరాలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయన్నారు. కనీస ఆదరణ లేక జగన్నాథ స్వామి దేవాలయం కూనరిల్లుతొందన్నారు.

## నారీస్వరం

### ప్రజాస్వామ్యం - యువత - రాజకీయాలు




ప్రజాస్వామిక వ్యవస్థలో రాజకీయ పార్టీలు ప్రముఖ పాత్ర పోషిస్తుంటాయి. ఒక్కో రాజకీయ పార్టీకి కొన్ని సిద్ధాంతాలు ఉంటాయి. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధి కొరకు తమ జెండా, అజెండాలతో ఎన్నికల బరిలో నిలబడి గెలిచి రాష్ట్రాభివృద్ధికి రథసారధులుగా ప్రగతి పథంలో నడిపించే వారధులుగా ఉండాలి. కానీ నేటి రాజకీయాల్లో అవే కొదువ. వారసత్వ రాజకీయాలు, ప్రలోభ రాజకీయాలకు ధీటుగా సామాన్యులు రాజకీయాలు చేసేలా కొత్త శకానికి నాంది పలికింది 'జనసేన పార్టీ'. రాజకీయ పార్టీ మనుగడ సాగించాలంటే ప్రజల ఆదరణతో పాటు చిత్త శుద్ధితో పార్టీ అభివృద్ధికి పాటుపడే పార్టీ కార్యకర్తలు ఉండటం ముఖ్యం. జనసేన పార్టీకి ముఖ్య బలం నిస్వార్ధ కార్యకర్తలు ఉండటం. సాధారణంగా రాజకీయాల్లో పేరు ప్రఖ్యాతులు, అర్ధ బలం, అంగ బలం ఉన్నవాళ్లే అధికం. జనసేన విషయానికి వస్తే పార్టీ అధినేత, సినీ రంగాన పేరున్న కథానాయకుడు అవడం ఇతర ఏ రాజకీయ పార్టీకి లేని అదనపు అర్హత కోట్ల మందికి అభిమాన పాత్రుడు అవడం ఒక విధంగా ప్లస్ ఒక విధంగా మైనస్. చాలా మంది నేటికి రాజకీయాన్ని వేరుగా, అభిమానాన్ని వేరుగా చూడకపోవటం ఒకింత బాధ కలిగించే విషయం. సినిమా రంగానికి చెందిన ప్రముఖ కథానాయకుడిగా ఆయన మీద అపారమైన ప్రేమను చూపించగలిగే అభిమానం పదిలం. కానీ ఆయనకు వ్యవస్థల పట్ల ఉన్న సామాజిక స్పృహ, ఆలోచనలు, ఆశయాలు వీటిని గుర్తించలేని గుడ్డితనం మీద దురభిమానాల పొరలు కమ్ముకొని ఉన్నాయి.

పార్టీ ఆవిర్భావం నుండి ఏ కార్యక్రమం తలపెట్టినా అది జనం కోసం, సమస్యల కోసం పోరాటమే. ఎన్నికల్లో ఓడినా ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ జనం గుండెల్లో స్థానం ఏర్పరుచుకోవటం అంత సులువు కాలేదు. ఒక్కో ఇటుక పేర్చి ఇల్లు కట్టుకున్నట్లు ఒక్కో పోరాటం ఒక్కో సమస్యను జనం దృష్టితో చూసి అదే దృక్పథంతో పోరాడుతుంది అనే నమ్మకం మెల్లిగా సాధించింది. స్థానం లేదు అనుకొనే స్థితి నుంచి స్థిరంగా నిలకడగా జనం గుండెల్లో స్థానం ఏర్పరుచుకుంది. ఉడుకు నెత్తురు పారే యువత ఉక్కు సంకల్పంలా తోడయ్యారు. జనానికి కష్టం వస్తే జనసేవ అంటూ సాయం చేశారు. అధినేత నడుస్తున్న దారిని విశాలం చేస్తూ నడక సాగిస్తున్నారు. సమస్యలపై ప్రశ్నిస్తున్నారు పోరాటం చేస్తున్నారు. మార్పు రావాలని అధినేత కోరుకుంటే తొలి అడుగులు వేసి సినిమాలను వినోదంగానే చూస్తూ రాజకీయం చేసే యువ జనసైనికులుగా, వీర మహిళలుగా సమస్యలపై ప్రశ్నిస్తున్నారు పోరాటం చేస్తున్నారు. ఈ తరంలో రాజకీయాధికారం సామాన్యులదే అనే దిశగా ప్రయాణం చేస్తున్నారు. 2018 నాటి ప్రజాపోరాటయాత్ర నుండి నేటి కౌలు రైతు భరోసా యాత్ర వరకూ జనసేన ఎపుడూ ప్రజాపక్షమే అని ఋజువు చేస్తున్నది.

లక్ష్యం ఉంటేనే గమ్యం చేరుకోగలం. గమ్యం చేరాలి అంటే చేయి చేయి కలపాలి సంకల్పానికి ఊపిరి పోయాలి. అడుగులన్నీ కలిస్తేనే దూరాన్ని దాటగలం. అభిమానం అడ్డుగోడగా మారి ఆశయాన్ని అడుగు వేయనీయకుండా అడ్డుపడకూడదు. అవరోధాలను దాటుకుంటూ గెలుపు వైపు మన ప్రయాణం సాగాలి.

**- టీమ్ నారీస్వరం**

# వైసీపీ దాడులకు ప్రజాస్వామ్య పద్ధతిలోనే దండయాత్ర చేస్తాం




**నెల్లూరు ( జనస్వరం ) :** అఖిలపక్షాలతో కలిసి కలెక్టర్ గారికి కావలి గ్రావెల్ అక్రమ రవాణా విషయమై జనసేన పార్టీ నాయకులు కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా కోవూరు నియోజకవర్గంలో ఇసుక అక్రమ గ్రావెల్ రవాణా గురించి పదేపదే విజిట్ చేసి కలెక్టర్ గారు దృష్టికి తీసుకువచ్చి కొంతవరకు గ్రావెల్ కట్టడి చేయగలిగాం. కానీ ఇసుక మాత్రం నిరంతరంగా అక్రమ రవాణా సాగుతూనే ఉంది రాత్రి 10 గంటల పైన తెల్లవారుజామున 5:00 లోపల వందల సంఖ్యలో లారీలు తరలిపోతున్నాయి. అధికారులు సరిగ్గా కట్టడి చేస్తే ఈ చర్యలు పునరావృతం కాకుండా పోయే అవకాశం ఉంది. మాతో వచ్చిన కార్యకర్తలను బెదిరించడం ఇంటిపై దాడికి పంపుతామంటూ సూచనలు ఇవ్వడం సరైన పద్ధతి కాదు. మూడు నెలల లోపల మమ్మల్ని కూర్చోబెడతానని ఎవరో పెద్దమనిషి అన్నారట ఇంకా టైం తగ్గించుకోండి... జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఇసుక అక్రమ రవాణాల్లో మా జనసైనికులు అడ్డుకుంటారు ప్రభుత్వ స్థలాలు కేంద్రంగా వేల కోట్ల రూపాయలు సంపాదించింది చాలు. ఇకనైనా వీటిని వదిలేయాల్సిన పరిస్థితి ఉంది కావలి నియోజక వర్గం లో అఖిలి పక్షాలతో కలిసి జనసేన పార్టీ వారు గ్రావెల్ అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని పదేపదే చెప్పడంతో కొన్ని వాహనాలను సైతం సీజ్ చేశారు. కానీ వాటిని గవర్నమెంట్ హ్యాండోవర్ చేసుకొని సరైన చర్యలు తీసుకొని కట్టడి చేయడం లేదన్నారు. దీని నిమిత్తం ఈ రోజు కలెక్టర్ గారిని కలవడం జరిగింది రానున్న రోజుల్లో జిల్లాలోని ప్రతి నియోజకవర్గాల్లో వైసీపీ నాయకుల పెత్తందారులు చేస్తున్న అక్రమాలను అరికట్టి ప్రజాస్వామ్య దోపిడీని నిలవరింప చేస్తాము. నిన్నటి రోజున తెలుగుదేశం పార్టీ నాయకుల పై దాడి జరగడం హేయమైన చర్య, స్నేహపూరితమైన వాతావరణం గల నెల్లూరు జిల్లాలో ఇలా విష సంస్కృతి పెరగడం సరైన పద్ధతి కాదు. వీటిపై జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకొని నియంత్రించవలసి ఉంది. ప్రజలందరూ కూడా ఈ దాడులను, ఆక్రమార్జనలను ఆరికట్టి,రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వం జనసేన ప్రభుత్వం పవన్ కళ్యాణ్ గారికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కార్య దర్శి ప్రశాంత్ గౌడ్, కావలి పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి, కావలి అధికార ప్రతినిధి ఋషి, తదితర జనసేన నాయకులు మరియు అఖిలపక్ష నేతలు పాల్గొన్నారు.

# బి.కె పల్లిలో త్రాగునీరు, కాలువలు, రోడ్ల కోసం శాంతియుత నిరసన



**మదనపల్లి ( జనస్వరం ) :** బికేపల్లి లో కనీసం మూలిక సదుపాయాలైనటువంటి తాగునీరు మురుగునీటి కాలువలు రోడ్లు 20 రోజుల్లోపు పనులు ప్రారంభించక పోతే నిరసన దీక్షలకు దిగుతాం జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మై ఫోర్స్ మహేష్ అన్నారు. గత 75 రోజులుగా మదనపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి ప్రజల సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యంగా మేము ప్రారంభించినటువంటి జనం కోసమే జనసేన పాదయాత్రలో భాగంగా గత తొమ్మిది రోజులుగా మదనపల్లి నియోజకవర్గంలోని బికేపల్లిలో పర్యటించారు. ఏ ఇంటికి వెళ్లిన ప్రతి ఇంటి ముందు మురుగునీటి కాలువ,లు ఏ ఇంటికి తాగునీరు వ్యవస్థ లేదు రోడ్డు వ్యవస్థలు లేవు. కనీసం వీధిదీపాలు లేని పరిస్థితి ప్రజలు కష్టాలు చూసి చాలించి డీకేపల్లి వాసులతో కలిసి ఉదయం సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు ధర్నా చేసి సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. అలాగే మున్సిపల్ కమిషనర్ గారికి బీజేపల్లి సమస్యలపై వినతిపత్రం అందజేసి 20 రోజులు లోగా పనులు ప్రారంభించకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపడతామని తెలియజేయడం జరిగింది. కావున బీకేపల్లిలో ప్రతి ఇంటికి తాగునీరు వ్యవస్థ, మురుగునీటి కాలువలు, రోడ్లు పనులు త్వరగా ప్రారంభించాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీకేపల్లి వాసులు, జనసేన పార్టీ నాయకులు అప్సర్, శమీ, రమణ, జాఫర్, అయ్యా అయ్యాజ్, జనసేన పార్టీ వీర మహిళ నాయకురాలు మల్లిక, శోభా, సునీత తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాలకి గురవుతున్న చెరువులను పరిశీలించిన జనసేన నాయకులు

**విజయనగరం ( జనస్వరం ) :** పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మన జీవన విధానంలో మానవాళికి నిత్యం ఉపయోగపడేవి చెరువులు, అటువంటి చెరువులు కబ్జాలకి గురవుతున్నా, పట్టించుకోని వైనం మనం చూస్తున్నాం.. బొబ్బిలిలో సోమవారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు మరియు బొబ్బిలి జనసేన మండల అధ్యక్షులు గంగాధర్ కబ్జాలకి గురి అవుతున్న చెరువులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వందల ఎకరాల చెరువులు సైతం చిన్న చిన్న బందలుగా మార్చేస్తున్నా, చూస్తూ ఉండిపోతూ, పైగా మన చెరువులు కానట్టు చోద్యం చూస్తున్న బొబ్బిలి మున్సిపల్ అధికారులకు, ఇరిగేషన్ అధికారులకు, మరీ ముఖ్యంగా వైసిపి ప్రభుత్వానికి పర్యావరణ పరిరక్షణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శివకుమార్, సత్యనారాయణ, శివశంకర్ పోతల, బొన్నాడ గణేష్, కిరణ్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో సేవ్ ధర్మవరం కార్యక్రమం



**ధర్మవరం ( జనస్వరం ) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో 25, 26 వ వార్డ్ సుందరయ్య నగర్ లో నిర్వహిస్తూ భవన కార్మికుల మరియు మైనారిటీ సోదరుల కష్టాలు తెలుసుకున్నారు. వారికి తప్పకుండా న్యాయం చేస్తామని అలాగే ధర్మవరంలో జరుగుతున్న దోపిడీలు దౌర్జన్యాల గురించి తెలుసుకుని భవిష్యత్తులో జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ధర్మవరంలో ఎలాంటి దౌర్జన్యాలు రౌడీయిజాలు లేకుండా కాపాడుకునే బాధ్యతను జనసేన పార్టీ తీసుకుంటుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడు మండల జనసేనపార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**ఆత్మకూరు ( జనస్వరం ) :** ఘనంగా కువైట్ జనసేన పార్టీ సభ్యులు హరిబాబు రాయల్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మర్రిపాడు మండల కేంద్రంలో SC కాలనీ లో హరి బాబు రాయల్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి 100 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు ప్రమీలా ఓరుగంటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జనార్దన్ కృష్ణా కుమార్, శ్యామ్ కుమార్ పెంచలయ్య, రమణ చిన్నా జనసేన పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన జనసైనికులు



**విజయనగరం ( జనస్వరం ) :** పర్యావరణ దినోత్సవం సందర్భంగా జామి మండలం, అగ్రహారం గ్రామంలో మండల జనసేన పార్టీ నాయకులు పీవీర్ వర్మా గారు (రాజు) ఆధ్వర్యంలో 30 మొక్కలు నాటడం జరిగింది. ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ పర్యావరణ రక్షణ కోసంకృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే జనసేన సిద్ధాంతాలలో ఒకటిగా పర్యావరణ పరిరక్షణగా పొందుపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో L.కోట నాయకులు Sk. పిరోజ్, రాంబాబు, అగ్రహారం గ్రామ పంచాయితీ సెక్రటరీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నరవ గ్రామములోని ప్రధానమైన 18 సమస్యలపై జనసేన పార్టీ నిరసన కార్యక్రమం




**పెందుర్తి ( జనస్వరం )** : జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ రావు మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలు కూడా ఈ ప్రభుత్వాలు తీర్చడం లేదని, ప్రజా ప్రతినిధులు అలసత్వం వలన ప్రజలకు ఈనాడు ఈ కష్టాలు వస్తున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ సమస్యలపై ప్రజా ఉద్యమాన్ని తీసుకొని వచ్చి ప్రభుత్వం పై మరింత ఒత్తిడి తీసుకొని వస్తామని తెలిపారు. స్థానిక నాయకులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ మాట్లాడుతూ స్థానిక ప్రతిపక్ష మరియు అధికారపక్ష నాయకులు వైపల్యం వల్ల ఈనాడు గ్రామానికి రావలసిన అభివృద్ధి గాని మౌలిక వసతులు గాని ప్రభుత్వాలు ఏర్పాటు చేయటం లేదని, జనసేన పార్టీ ద్వారా ఎన్నిసార్లు విన్నవించుకున్న వారు సమస్యలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, స్థానిక నాయకులు గల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి సంవత్సరం కాలం ఉందని తప్పకుండా రాబోయే రోజుల్లో జనసేన ప్రభుత్వం వస్తుందని తప్పకుండా ఈ సంవత్సరకాలం సమస్యల పై పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వాలు స్పందిస్తే మంచిది లేదా మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బొడ్డు నాయుడు రాడిపంట రావు, గవర శీను, ప్రవీణ్, లింగం వాసు, లింగం రమేష్, గోపి ప్రసాద్, కృష్ణ, చిన్నారావు, అశోక్, చలం అప్పలరాజు, మరియు జనసైనికులు, ప్రజలు పాల్గొన్నారు.

# జనసేనానిని కించపరుస్తూ వేసిన ఫ్లెక్సీలను తొలగించాలని డిమాండ్




**సర్వేపల్లి ( జనస్వరం )** : సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు పంచాయతీలోని గేట్ సెంటర్ వద్ద పేదలకి పెత్తందారులకు మధ్య యుద్ధం అనే కొటేషన్ తో ఫ్లెక్సీని వేసి వేశారు. దానిని తొలగించాలని సోమవారం మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రాన్ని అందజేసిన సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు బొబ్బేపల్లి సురేష్ నాయుడు. ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దురహంకారంతో  అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని కించపరుస్తూ పలు ప్రాంతాలు, కూడళ్ళలో "పేదలకు, పెత్తందారులకి మధ్య జరిగే యుద్ధం" అంటూ సీఎం జగన్మోహన్ రెడ్డి గారిని రాక్షసుని అవతారంలో ఉండే విధంగా పెట్టి మా అధ్యక్షులు వారిని ఆ రాక్షసుడు తినేస్తాడు అనే అర్థం వచ్చే విధంగా ఏర్పాటు చేసి ఉన్నారు. మా అధ్యక్షుల వారిని ఆ రాక్షసుడే కాదు కదా, ఏ రాక్షసుడు కూడా ఏమి చేయలేడని తెలియజేస్తున్నాం. పైపెచ్చు ఇలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే తుగ్లక్ పనులు సమాజంలోని పలు వర్గాల మధ్య శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశంగా మారే అవకాశం ఉందని తెలియజేస్తున్నాం. మీరు కనుక అధికార పార్టీ వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తక్షణం తొలగించకపోతే అది ప్రభుత్వ వైఫల్యం గానో, లేదా ఇటువంటి తరహా ఫ్లెక్సీలకు ప్రభుత్వం అనుమతి ఇస్తోందని భావిస్తూ, సర్వేపల్లి నియోజకవర్గంలో సీఎం జగన్ గారి రాక్షస రూప ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన అదే ప్రాంతంలో, అదే కూడళ్ళలో మా జనసైనికులు కూడా మా ఆలోచనధోరణి పరంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తారని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మనోజ్, సంజు రాకేష్, శ్రీహరి, ఖాజా, పవన్, కార్తీక్, శశి, తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రారెడ్డిని కఠినంగా శిక్షించాలి




విజయవాడ, (జనస్వరం) : జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ పైపుల రోడ్డు, అంబాపురం వద్ద గల నవోదయ నర్సింగ్ కళాశాలను జనసేన పార్టీ నాయకులతో నర్సింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీలను కలిసి వివరాలను అడిగి తెలుసుకుని వారికి అండగా నిలబడతామని ధైర్యం చెప్పి భరోసా కల్పించినారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గిరిజన తండాలకి చెందిన మైనర్ బాలికలపై అత్యాచారం చేస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్న నవోదయ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రారెడ్డిపై స్టేషన్ బెయిల్ ఇచ్చే కేసు నమోదు చేయడంపై విజవాడ నగర పోలీస్ కమిషనర్ క్రాంతి రానా టాటా సమాధానం చెప్పాలని, రవీంద్రారెడ్డిపై మెతక వైఖరి అవలంబించటానికి కారణం ఏంటో అర్థం కావడం లేదని, గిరిజన మైనర్ బాలికలపై కడప జిల్లాకు చెందిన రవీంద్రారెడ్డి అత్యాచారం చేస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్న మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఎందుకు స్పందించలేదని, రవీంద్రారెడ్డి చేస్తున్న లైంగిక వేధింపులు వాసిరెడ్డి పద్మకి ఏమన్నా సంసారం లాగా కనపడుతున్నాయా అని తక్షణమే ఈ ఘటనపై స్పందించాలని, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఎమ్మెల్సీ రుహుల్ల కార్యాలయాలకు కూత వేటు దూరంలోనే గిరిజన మైనర్ బాలికలపై లైంగిక వేధింపులు దాడులు జరుగుతుంటే ఎందుకు స్పందించడం లేదని, ఈ ఘటనపై ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు దేవినేని అవినాష్ లు ఎందుకు మౌనంగా ఉన్నారని, నవోదయ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రారెడ్డిని కఠినంగా శిక్షించాలని, నవోదయ నర్సింగ్ కళాశాల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని, అక్కడ చదువుతున్న విద్యార్ధినిల భవిష్యత్తును భద్రంగా కాపాడాల్సిన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తీసుకోవాలని, 100 మంది భోజన వసతి అధ్వానంగా నాసిరకంగా ఉందని, గిరిజన తండాలకు చెందిన మైనర్ బాలికలపై లైంగిక దాడులకు పాల్పడుతూ ఎవరన్నా బయటికి చెబితే ఇంటర్నల్ మార్కులు వేయనని బ్లాక్మెయిలింగ్ చేస్తున్న రవీంద్ర రెడ్డిపై గతంలో ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థినిల వద్ద నుంచి కూడా సమాచారం సేకరించి కఠినంగా శిక్షించాలని జనసేనపార్టీ విజయవాడ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. మహేష్ పాత ప్రభుత్వ ఆసుపత్రిలో రవీంద్రారెడ్డి చేతిలో లైంగిక దాడికి గురైన విద్యార్థిని కలిసి పరామర్శించి ధైర్యం చెప్పినారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒరిస్సా రైలు ప్రమాద మృతులకు కొవ్వొత్తులతో అశ్రునివాళులు




**గుడివాడ ( జనస్వరం )** : ఒడిస్సా రాష్ట్రంలోని బాలసూర్ జిల్లాల్లో రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో ఆసువులు బాసిన 280 మంది మృతులకు కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో జనసైనికులు మరియు ఆర్య డాన్స్ అకాడమీ పిల్లలతో కొవ్వొత్తుల ప్రదర్శనతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ(Rk) మాట్లాడుతూ చిన్న తప్పిదం వల్ల ఎంతోమంది అమాయక ప్రజలు మృత్యువాత పడ్డారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటు గుడివాడ పట్టణంలో కొవ్వొత్తుల ప్రదర్శనతో నివాళులు అర్పించడం జరిగిందని, మృతులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ఈ ప్రమాదంలో గాయపడిన వందలాది మంది ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మీరా షరీఫ్ గారు, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, చరణ్ తేజ్, పందిళ్ళ శీను గంట అంజి మరియు ఏఏ అకాడమీ అధినేత ఆర్య మాస్టర్ మరియు స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం : ఎంపీటీసీ విక్రమ్



**శ్రీకాకుళం ( జనస్వరం )** : ఆకస్మాత్తు ఘటనకు ఇల్లు కాలిపోవడం మరియు ఆ ఇంటి పెద్ద భర్త కూడా లేకపోవడం....పార్టీ తరుపున కుటుంబానికి ఆర్థికంగా మరియు అన్ని విధాలుగా అండగా ఉంటామని జనసేన నాయకులు ఎంపిటిసి విక్రమ్ అన్నారు. పార్టీ తరుపున తప్పకుండా సాయం చేస్తాం అని చెప్పడం జరిగింది.. ఇది వరకు ఇదే గ్రామంలో విద్యుత్ షాక్ తో చనిపోయిన కుటుంబానికి ఆర్థికంగా సాయం చేసామని, మీకు కూడా తప్పకుండా అండగా ఉంటాం అని చెప్పడం జరిగింది. ప్రభుత్వం తరుపున కూడా రావాల్సిన నిధులు ఏర్పాట్లు చేస్తాం అని జరిగింది.



## వారాహి యాత్ర అనంతరం వైఎస్సార్‌సీపీకి ప్రజలే అంతిమయాత్ర నిర్వహిస్తారు

**ధర్మవరం ( జనస్వరం ) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపడుతున్న వారాహి యాత్ర ఈనెల 14న చేపట్టినట్టు న్నట్లు ప్రకటించగానే వైసిపి మంత్రులు, ప్రజా ప్రతినిధుల గుండెల్లో రైళ్లుపరిగెత్తుతున్నాయని జనసేన పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తను నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను ఈనెల14నుంచి అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి వారాహియాత్రను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించగానే అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ప్రజాప్రతినిధులు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయన్నారు. పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర అనంతరం అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలే అంతిమయాత్ర నిర్వహిస్తారన్నారు. ఈనెల 14 నుంచి ఉభయ గోదావరి జిల్లాలో ప్రారంభమై వారాహి యాత్రలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. వారాహి యాత్రకు పత్తిపాడుతో పాటు, రాజోలు నియోజకవర్గానికి తనపై నమ్మకంతో ఇన్చార్జిగా నియమించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ కు మధుసూదన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 14న



ప్రారంభమయ్యే వారాహి యాత్ర కు రాయలసీమ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నియంత్రిత్వ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజల సిద్ధం గాన్నారన్నారు. అధికారం కోసం సొంత చిన్నాన్ననే చంపిన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. అవినాష్ రెడ్డి సిబిఐ విచారణకు భయపడుతున్నాడని బెయిల్ పేరుతో నాటకమాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు. ప్రజలు ఎంతో విజ్ఞులని రాష్ట్రంలోని అధికార పార్టీ చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను గమనిస్తున్నారని ఎన్నికల సమయంలో అధికార పార్టీకి ప్రజలే సరైన గుణపాఠం చెప్తారన్నారు.

## క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సాయం చేసిన జనసైనికులు



**ఇచ్ఛాపురం, (జనస్వరం) :** ఇచ్చాపురం నియోజకవర్గం ఇచ్చాపురం మున్సిపాలిటీలో ఎన్. శ్యామల దేవి (వయసు 28 సంవత్సరములు) గత కొద్ది నెలలుగా క్యాన్సర్ తో బాధపడుతున్నది. ఈ విషయం కమలై పుట్టుగా గ్రామ జనసైనికులకు, జనసేనపార్టీ నాయకులకు తెలియడంతో ఇంత చిన్న వయసులోనే క్యాన్సర్ వ్యాధి గురికావడం చాలా బాధాకరమైన విషయంగా భావించి జనసేనపార్టీ సమన్వయకర్త దాసరి రాజు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తిప్పన దుర్యోధన రెడ్డి సమక్షంలో కమలై పుట్టుగా జనసైనికులు 6000 రూపాయలు ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. అదే విధంగా మరి కొంతమంది దాతలు వచ్చి ఆర్థిక సహాయం చేసి ప్రాణాన్ని కాపాడవలసిందిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ10వార్డ్ ఇంచార్జ్ రోకళ్ల భాస్కరరావు, జనసైనికులు ఢిల్లీ, సురేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## "వారాహి యాత్ర" ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులకు నాంది

**గుంతకల్లు, (జనస్వరం) :** జనహితంకోరే జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టబోతున్న "వారాహి యాత్ర" విజయవంతం కావాలని అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణం, హనుమాన్ సర్కిల్ నందు గల అభయాంజనేయ స్వామి పాదాల చెంత ప్రత్యేక పూజా కార్యక్రమం 101 టెంకాయల సమర్పణ కార్యక్రమం నిస్వార్థ జనసైనికుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో మార్పు కోసం, ఓ నూతన అధ్యాయ నిర్మాణం కోసం, ప్రజా సమస్యలపై బలమైన పోరాటం చేసేందుకు వారాహి యాత్రను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈనెల 14వ తారీకు నుండి అన్నవరం సత్యదేవుడి దర్శనం అనంతరం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రారంభించబోతున్నారు. కేవలం ఎన్నికల కోసమే ఈ యాత్ర కాదు, ప్రజల బాధలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు వారితో మమేకమైనందుకు, ఇదో చరిత్రలో నిలిచిపోయే యాత్ర కాబోతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అనిచ్చితి పరిస్థితుల నుండి గట్టెక్కాలంటే జనసేన పాలన రావాల్సిందే అని ఆశాభావంతో రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ఇంకా అనేక వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తి గానే ఆత్మహత్య చేసుకున్న వేలాది మంది కౌలు రైతు కుటుంబాలకు ఆపన్నహస్తం అందిస్తున్న విధానాన్ని ప్రత్యక్షంగా చూస్తున్న ప్రజలు ఆయనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అనే శక్తిని అందజేస్తే ఇంకెంతో మందికి ఉపయోగకరమైన సేవలు అందిస్తారనే భావన ప్రజల్లో బలంగా నాటుకుందని. ప్రజాధనం ధనం ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా, అప్పులను అదుపు చేస్తూ, అభివృద్ధి బాటలు వేయగల సమర్థ నిజాయితీ నాయకుడు పవన్ కళ్యాణ్ అనే భావన ప్రజల్లో బలంగా ఉందని. రాష్ట్ర పరిపాలన విధానాల్లో ఖచ్చితమైన జవాబిదారితనం జనసేనతో మాత్రమే సాధ్యమవుతుందని ప్రజల అభిప్రాయ పడుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ పట్టణ, మండల అధ్యక్షులు బండి శేఖర్, కురువ పురుషోత్తం జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, ఎస్. కృష్ణ గుంతకల్ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, సీనియర్ నాయకులు పూల ఎర్రి స్వామి, రాంబో టైలర్ వీర, గాజుల రఘు, కసాపురం



సుబ్బయ్య, దాదు,మోహన్, అఖిల్, మోహన్ రాయల్, గంగాధర్, ముత్తు, అమర్, రామకృష్ణ, మారుతి యాదవ్, చికెన్ మధు, శ్రీనివాసులు, మహేష్, సూర్యనారాయణ, అనిల్ కుమార్ జనసైనికులు కసాపురం రాము, చిట్టి, కాశీ కుమార్, చిన్న బాబు, సమీర్, వీరేష్, బర్మశాల సీను, చంద్ర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వారాహి యాత్ర పోస్టర్ ని ఆవిష్కరించిన ముత్తుకూరు మండల జనసేన నాయకులు

**సర్వేపల్లి, (జనస్వరం) :** సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు నందు సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆదేశాల మేరకు వారాహి యాత్ర పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈనెల 14వ తేది ఉభయగోదావరి జిల్లాలో వారాహి యాత్రకి సంబంధించి పోస్టర్ ని ముత్తుకూరు మండల జనసేన పార్టీ నాయకులు షేక్ రహీమ్ ఆధ్వర్యంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు వారాహి యాత్ర పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగు సంవత్సరాలు రాక్షస పాలన కొనసాగుతుంది. రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలని విముక్తిని చేయడం కోసం మా అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర విజయవంతంగా కొనసాగే విధంగా మేమందరం కూడా కలిసికట్టుగా అడుగులు ముందుకు వేస్తామని, అదే విధంగా వారాహి యాత్రతో ఉభయగోదావరి జిల్లాల్లో ఉన్న వైసిపి నాయకులకి అప్పుడే వణుకు మొదలైందని నాలుగు సంవత్సరాలలో రాష్ట్రంలో అభివృద్ధి చేయకపోగా ఈ అధికార పార్టీ మంత్రులు కావచ్చు, ఎమ్మెల్యేలు కావచ్చు వీళ్ళందరూ కూడా వీళ్ళ





లక్ష్యమేందంటే పవన్ కళ్యాణ్ ని విమర్శించడం మాత్రమే అందుకే రాష్ట్ర ప్రజలు రాబోయే ఎన్నికల్లో వీళ్ళందర్నీ ఇంటికి పంపించే దానికి సిద్ధంగా ఉన్నారు. జనసేన పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడమే లక్ష్యంగా ముందుకు వెళుతుంది. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, యోగి, బాబు, మునిరాజా, వినాయక్, సుమన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో "ఇంటింటా జనసేన"

**అనంతపురం, (జనస్వరం) :** అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో "ఇంటింటా జనసేన" అనే కార్యక్రమం అనంతపురం నియోజకవర్గంలో కల్పనా జోష్ కాలనీ, ఎల్లమ్మ వీధి నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జయరాం రెడ్డి అనంతపురం నియోజకవర్గ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో... ఆ ఆశయాలను వివరిస్తూ



స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, భవాని నగర్ మంజునాథ్, వెంకటరమణ ప్రసాద్ బాల కార్తీక్, ముకుంద, వెంకట సాయి కృష్ణ, ధీరజ్, ఇమ్రాన్, వెంకటకృష్ణ, సాయి, ప్రవీణ్ కుమార్, రషీద్, నారాయణ నాయక్, సురేంద్ర, హేమంత్ నాయక్, వరప్రసాద్, కళ్యాణ్, కర్ణ , ప్రసన్న నాయక్ , రాజు, మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రణీత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి ఈశ్వరయ్య, ఓబులేసు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుపయోగంగా ఉన్న పాడేరు రైతు బజారు



**పాడేరు ( జనస్వరం ) :** నిరుపయోగంగా ఉన్న పాడేరు రైతు బజార్ జిల్లా ప్రధాన కూడలిలో ఆనుకుని ఉన్న రైతు బజార్ గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్నది. దీంతో ఈ రైతు బజార్ రాత్రిళ్ళు అసాంఘిక కార్యకలాపాలకు, మందుబాబులకు స్వర్గధామంగా మారిపోయింది. బహిర్భూమి ప్రదేశంగా మారిపోతుంది. గత ప్రభుత్వం ఎంతో కొంత ఆదివాసీ రైతులు తమ ఉత్పత్తులు అమ్ముకోవడానికి సరైన మార్కెట్ వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటికీ రైతులు ఆసక్తి కనబరచకపోవడంతో మరుగున పడిపోయింది. మన సంపద సృష్టి కేంద్రం మనం గుర్తించలేకపోవడం నిజంగా అసమర్ధతే అవుతుంది. గత కొన్ని రోజులుగా పాడేరు నగర రోడ్డు విస్తీర్ణత పెంపుదలలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న దుకాణాలు తొలగించడం జరిగింది. ఉపాధి కోల్పోయిన గిరిజనప్రజలు వున్నారు. గిరిజనేతర ప్రజలు వున్నారు. ప్రజాప్రతినిదులు ఈ విషయంపై దృష్టి సారించి ఒక సహేతుకమైన ఆలోచన చేసి వారికి అక్కడ స్థానం కల్పిస్తే తమ వ్యాపారాలు తాము చేసుకుంటూ జీవనభృతి పొందుతారు. ప్రతి శుక్రవారం జరిగే సంత రద్దీ నుంచి కాస్త వెసులుబాటు దొరుకుతుంది. ట్రాఫిక్ అంతరాయం తగ్గుతుంది. ప్రభుత్వం కల్పించుకుని ఈ ఏర్పాటు చేస్తే ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది. లేదంటే గిరిజన జాతి విలువైన స్థల సంపద దంపింగ్ యార్డ్ గా మారిపోయిన ఆశ్చర్యపోనవసరం లేదు. పాడేరు నగర పరిపాలకులు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే చాలు ఉపాధి మార్గం కోల్పోయిన కొంతమందికైనా ఉపశమనం కలుగుతుంది. ఇది వాస్తవికతతో ఆలోచించాల్సిన విషయం ఈ అంశంలో ఎటువంటి రాజకీయాలకు తావులేదు సంపద సృష్టి కేంద్రాలను గుర్తించడంలో ప్రభుత్వ ప్రతినిధులు ముందుచూపుతో వ్యవహరించాలి. ఇప్పటికే ఏటా శరదృతువు కాలంలో గిరిజనులు పండించే సీతమ్మ కాటుకలు అనే బంతి పూల వ్యాపారం లక్షల్లో టర్నోవర్ జరుగుతుంది. కాల క్రమేణా మార్కెట్ యార్డ్ సరైన నిర్వహణలేమి, లోపాలు కారణంగా మరుగున పడిపోయింది. శీతాకాలం సమయంలో తెల్లవార్లు 3 గంటల నుంచి వ్యాపార లావాదేవీలు ప్రారంభమవుతాయి. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తే శోభాయమానంగా కనిపిస్తుంది. సహజ పర్యాటక ప్రదేశం కనుక సందర్శకుల తాకిడి కూడా ఎక్కువగానే ఉంటుంది. లేదనుకుంటే గిరిజన చేతివృత్తి ఉత్పత్తుల కార్మికులను సమీకరించి వారికి సరైన ప్రోత్సాహమిస్తే ఆర్థిక స్వాలంబన దిశగా గిరిజనులకు మంచి జరుగుతుంది. మరీ మన ప్రజాప్రతినిదులు ఈ సృజనాత్మక సంపద సృష్టిపై ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి జనసేన పార్టీ పాడేరు నియోజకవర్గ జనసేన నాయకులు తెలిపారు.

## కరెంటు చార్జీల మోతలు మాకొద్దు – జగన్ ప్రభుత్వం మాకొద్దు



**నెల్లూరు, (జనస్వరం) :** కరెంటు చార్జీల మోతలు మాకొద్దు – కోతల వాతలు పెట్టొద్దు.... ఇకపై జగన్ ప్రభుత్వం మాకొద్దు.... అని ప్రజలు అనుకుంటున్నారు అంటూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు సుదీర్ పత్తిపాడు, జనసైనికులతో కరెంట్ ఆఫీస్ ఎస్సీకి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరంలో దాదాపుగా ఎనిమిదిసార్లు కరెంటు చార్జీలు పెంచింది. కరెంటు చార్జీలు పెంచుకుంటూ సంక్షేమ పథకాల అర్హులను తగ్గించుకుంటూ పోతుంది. ప్రతి బడ్జెట్ కి కరెంటు చార్జీలు పెంచుతారని అధికారులు చెప్పారు,కానీ బడ్జెట్ నాలుగు సార్లు ప్రవేశపెట్టిన దాదాపు 8 సార్లు చార్జీలు పెంచారు. నిరంతరం పేద ప్రజలను ఉద్ధరిస్తానన్నట్టు చెప్పుకునే జగన్ ప్రభుత్వం సామాన్యులకి కరెంటు చార్జీల భారం పెంచుతూ పోతుంది. గత ఏప్రిల్ లో టారీఫ్ మార్చి చార్జీలను పెంచి, ఈనెల మొదటి వారం నుంచి కమర్షియల్ యూసేజ్ కి ఏదో అదనపు చార్జీలు యూనిట్ ఒక రూపాయి పెంచి మరింత భారం మోపింది. కరెంటు కోతలను మరిచిపోయిన ప్రజలకు మళ్ళీ కరెంటు కోతలు రుచి చూపిస్తుంది. అనధికారికంగా తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి అక్కడక్కడ కొన్ని ప్రాంతాల్లో ఆల్టర్నేట్ గా తీస్తుంది. ఇన్వెర్టర్లను జనరేటర్లు మర్చిపోయిన ప్రజానీకం మరలా వాటి ఏర్పాటు చేసే పనిలో పడ్డారు. సామాన్య కుటుంబానికి కూడా వెయ్యి రూపాయలు లోపల వచ్చే కరెంట్ బిల్లు వచ్చే పరిస్థితి లేకుండా చేస్తుంది. దీనిని చాకుగా చూపి సంక్షేమ పథకాలు ఏరువేత పనులో పడింది ఈ వైసిపి ప్రభుత్వం. కరెంటు కోతలను కట్టడి చేసి చార్జర్ల పెంపును నియంత్రణ చేయకపోతే జనసేనపార్టీ తరఫున నిరసనలు ఉధృతం చేసి ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధీర్ బద్దిపూడి, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్, ఖలీల్, నారాయణ, వర్షన్, బాలాజీ, షారూ, ఖాసీఫ్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## కందుల నాగరాజు ఆధ్వర్యంలో 56వ రోజుకు చేరిన పవనన్న ప్రజాబాట



**విశాఖపట్నం, (జనస్వరం) :** ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తానని దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గంలో చేపట్టిన పవనన్న ప్రజాబాట కార్యక్రమం 56వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి అందరిని పలకరించారు. అందరి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తను కృషి చేస్తానని చెప్పారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం కూడా అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేస్తానని వెల్లడించారు. గత 56 రోజులుగా తను చేపడుతున్న ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. ఎక్కడికి వెళ్ళినా సరే ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని చెప్పారు. ప్రజలు మంచి కోసం తను ఏమి చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తాను చేపడుతున్న సేవ కార్యక్రమాలను మరింతగా విస్తరిస్తున్నట్లు వెల్లడించారు.

## "మన ఇల్లు – మన జనసేన" కార్యక్రమం

**సూళ్లూరుపేట ( జనస్వరం ) :** సూళ్లూరుపేట నియోజకవర్గం తడ మండలం కాదలూరు పంచాయితీ కట్టవ గ్రామంలో సుమారు 190 పైగా కుటుంబాలను సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన యువనేత రోసనూరు సోమశేఖర్ గారి నాయకత్వంలో జనసేన పార్టీ తడ మండల ప్రధాన కార్యదర్శి పులి దిలీప్ కుమార్ మరియు పులి రత్న కుమార్ ఆధ్వర్యంలో మన ఇల్లు – మన జనసేన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రతి కుటుంబాన్ని కలుస్తూ స్థానిక సమస్యలను ప్రజలను నేరుగా అడగగా డ్రైనేజ్ సిస్టమ్ , కొన్ని అంతర్గత సిసి రోడ్లు నిర్మించాలని జనసేన పార్టీ దృష్టికి తీసుకువచ్చారు. అధికారులతో పరిష్కార దిశగా చర్చిస్తామని తెలిజేయడం జరిగింది, అలాగే జనసేన ప్రభుత్వం రాగానే ప్రతి గ్రామాభివృద్ధి దిశగా బలమైన అడుగులు వేస్తామని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పాలనలో మార్పు తీసుకురావాలి అన్న కోణంలో జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి 2024 లో జనసేన పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేయవలసిందిగా ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తడ మండల ప్రధాన కార్యదర్శి చేని ముని శేఖర్, స్థానిక జనసైనికులు తొండ బాబు,పులి తరుణ్,గుమ్మడిపుడి కిరణ్, యర్రబత్తి శేషయ్య,వేలూరు చిన్నరాజ, పులి తరుణ్, పులి ఉమ,పులి లీలాకృష్ణ, పులి బబ్లూ, పులి నికేష్, దమ్మయి మస్తాన్, పులి చిరంజీవి, పులి రవి పాల్గొని పవనన్న రావాలి పాలన మారాలి అంటూ నినాదాలు చేశారు.



## జనసేనపార్టీ ఆధ్వర్యంలో ' సేవ్ ధర్మవరం కార్యక్రమం'



**ధర్మవరం, (జనస్వరం) :** సేవ్ ధర్మవరం కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గం జనసేనపార్టీ ఆధ్వర్యంలో పార్థసారథి నగర్, ఎర్రగుంటలో నిర్వహిస్తూ జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక చేనేతలను, చిరు వ్యాపారులను, మైనారిటీ సోదరులను ఆదుకుని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తామని అలాగే ధర్మవరంలో రౌడీ రాజ్యాన్ని పోగొట్టి ఈ వైసీపీ పాలనను అంతమొందించేందుకు ధర్మవరం ప్రజలంతా సహకరించి రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు జనసేనపార్టీలోకి భారీ చేరికలు

**రైల్వే కోడూరు ( జనస్వరం )** : పుల్లంపేట మండలం నుండి బీసీ నాయకుడు, మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు మరియు అనంతంపల్లి జెడ్.పి హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకట రమణ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారిని రాష్ట్ర కార్యదర్శితాతం శెట్టి నాగేంద్ర మరియు నియోజక వర్గ సీనియర్ నాయకులు పార్టీ కండువాలు కప్పి సగర్వంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకు, బీసీలకు జనసేన పార్టీ, మరియు పవన్ కళ్యాణ్ గారు అండగా ఉంటారన్నారు. అధ్యక్షుడు ఆదేశం మేరకు మిమ్మలని ముందు పెట్టి మీవెనుక నడవడానికి సిద్ధమన్నారు. ఈ రోజు నుంచి మనమంతా జనసేన కుటుంబ సభ్యులమని, అన్ని విషయాల్లో ఐకమత్యంగా ముందు కెలదామని పిలుపు నిచ్చారు. పార్టీలో చేరిన నాయకుడు పసుపులేటి వెంకట రమణ మాట్లాడుతూ.. 30 ఏళ్ల రాజకీయ జీవితాన్ని చూశామని, నిజాయితీ కలిగిన పవన్ కళ్యాణ్ వెంట నడచి ఆయన ఆశయ సాధనకు తోడుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లెపు కటయ్య, శ్రీను, సుధాకర్, సిద్దార్థ్, హరీష్, సురేంద్ర, వెంకటరమణ, చలపతి, ధనుంజయ్, నాని, రమణ, రమేష్, మణి, శ్రీను, కోటకొండ శివ, పెద్దకృష్ణయ్య, మల్లికార్జున, సివచరణ, శ్రీను, గంపా ఖాసిం, సుధీర్, సతీష్, వెంకట రమణ, తురక పెంచలయ్య,




పొన్నం ఎల్లయ్య, మణి, బత్తల సుధాకర్, వెంకటయ్య, సుదర్శన్, చిరంజీవి తదితరులు కండువా వేసుకుని త్వరలో బీసీ గర్జన పేరుతో ఒక సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ సీనియర్ నాయకులు జోగినేని మణి, పగడాల వెంకటేష్, నల్లం శెట్టి యనాదయ్య, ఆలం రమేష్, వరి కూటి నాగరాజు, ముద్ద పోలు రామసుబ్బయ్య, సర్పంచ్ కారుమంచి సంయుక్త, గంధం శెట్టి దినకర్ బాబు, పగడాల చంద్ర శేఖర్, కొండేటి వెంకట రమణ, ఆలం సుబ్బారాయుడు, గుగ్గిళ్ళ సుబ్బారాయుడు, పసుపులేటి రమణ, కొండేటి చంగయ్య, దాసరి వీరేంద్ర, యద్దల అనంత రాయలు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరం



తెలంగాణ ( జనస్వరం ) : జనసేనపార్టీ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మాధవరెడ్డి సారథ్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించటం జరిగింది. మలివిడతలో భాగంగా సురభి కాలనీ వాసులకు కళ్ళ జోళ్ళు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం చేసే కంటి పరీక్షలు నాణ్యత లేక సరైన సమయానికి కంటి అద్దాలు అందించకపోవటం వల్ల కంటి సమస్యలు అధికమవుతాయి అని తెలియచేశారు. కానీ మాధవ రెడ్డి ఈ సేవా కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి సకాలంలో కంటి అద్దాలు అందించటం వల్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పర్యవేక్షణ కమిటీ మెంబర్ సురేష్ రెడ్డి, అరుణ్, ప్రదీప్, జి.ఎస్.కె శ్రావణ్, ప్రశాంత్, కళ్యాణ్ చక్రవర్తి, ప్రవీణ్ సాహు, జయానంద్, రోహిత్ రెడ్డి, ఉపేంద్ర, కామరాజు, నాగరాజు ఇతర జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దోపిడీ ఎన్ని రకాలుగా చేయొచ్చో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త దారులు చూపిస్తోంది

గుంటూరు ( జనస్వరం ) : జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన పత్రికా సమావేశంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. జనసేన పార్టీ గతంలో చెప్పినట్టుగానే రాష్ట్రంలో ఇసుక దోపిడీ విపరీతంగా జరుగుతుందని, దానికి నిదర్శనంగానే ఈ రోజు కడప జిల్లాలో నారాయణరెడ్డి అనే వ్యక్తి దగ్గర ముఖ్యమంత్రి గారి సమీప బంధువు వీరారెడ్డి అనే వ్యక్తి వల్లూరు మండలం ఆది నిమ్మాయపల్లి వద్ద ఇసుక రీచ్ ఇప్పిస్తామని చెప్పి సుమారు 81 లక్షల రూపాయలు తీసుకోవడం జరిగింది. కాని తర్వాత అక్కడ రీచ్ లేదని తెలుసుకొని డబ్బులు వెనక్కిమ్మని అడగ్గా ఎవరు చెప్పినా డబ్బులు ఇవ్వను నీకు దిక్కున్న చోట చెప్పుకో అని చెప్పడంతో ఆత్మహత్యాయత్నం చేశారని ఆరోపించారు. అలాగే రాష్ట్రంలో ఇసుక మొత్తం జేపీ వెంచర్స్ కి అప్ప చెప్పామని చెప్పి జిల్లాకు ఒక అధికార పార్టీ నాయకుడికి అప్పచెప్పి వందల కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. జేపీ అనేది డొల్ల కంపెనీ అని, ఎన్నిసార్లు అడిగినా ఆ కంపెనీ ప్రతినిధులు గాని, వైసిపి నాయకులు గాని ఆ కంపెనీ గురించి మాట్లాడలేదు. దీని అర్థం జేపీ కంపెనీ అంటే జగన్మోహన్ రెడ్డి గారి డొల్ల కంపెనీ అని చెప్పి తెలియజేశారు. అలాగే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల దగ్గర నుంచి ఎన్ని విధాలుగా దోచుకోవాలో అన్ని రకాలుగా దోచుకుంటూ దోపిడీలో సరికొత్త దారులు చూపిస్తా ఉంది. అలాగే పెరిగిన కరెంటు చార్జీలు, బస్ చార్జీలు, పెట్రోల్ రేట్లపై సమాధానం చెప్పలేం ప్రభుత్వాన్ని కొరగా సంబంధం లేని వ్యక్తులు వచ్చి ప్రభుత్వ విషయాలు మాట్లాడతారని, ప్రభుత్వ విషయం మాట్లాడాల్సిన ప్రజా ప్రతినిధులు సంబంధం లేకుండా మాట్లాడుతారని తెలియజేశారు. అలాగే వైసిపి 99.5% హామీల అమలు చేశామని అసత్య ప్రచారం చేస్తుందని, నిజంగా మీరు అమలు చేస్తే ఏ విధంగా అమలు చేశారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అలాగే జూన్ 14వ తేదీన పవన్ కళ్యాణ్ గారు వారాహి యాత్ర ప్రారంభిస్తున్నారని, ప్రతి నియోజకవర్గంలో అనాదిగా పేరుకుపోయిన ప్రతి సమస్యను ప్రజల ముందు పెడతామని అలాగే ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా అడుగులేస్తామని తెలియజేశారు. అదేవిధంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో




ప్రతి నియోజకవర్గం నుంచి వారాహి యాత్రలో పాల్గొనడానికి పెద్ద ఎత్తున జన సైనికులు సమాయత్తమవుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, 47వ డివిజన్ కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, గుంటూరు నగర కార్యదర్శులు తన్నీరు గంగరాజు, నెల్లూరు రాజేష్, డివిజన్ ప్రెసిడెంట్లు మధులాల్, దాసరి వెంకటేశ్వరరావు, గోపిశెట్టి సాయి, బిసబత్తుని సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

# వారాహి యాత్ర ద్వారా ఏపీ రాజకీయాల్లో పెను మార్పులు ఖాయం

**విశాఖపట్నం ( జనస్వరం )** : ఈనెల 14న అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు అనంతరం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయన అభిమానులు జన సైనికులు పెద్ద ఎత్తున సంబరాలతో పాటు ప్రత్యేక పూజపు జరుపుకుంటున్నారు. దానిలో భాగంగా విశాఖలోని దక్షిణ నియోజకవర్గం నాయకులు 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 108 కొబ్బరికాయలు కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక ప్రచార రథం ప్రారంభించారు. ఈ సందర్భంగా కందుల నాగరాజు మాట్లాడుతూ జనసేన క్యాడర్ ని బలపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎన్నో సమస్యలను ప్రజల ద్వారా నేరుగా తెలుసుకునేందుకు జన సేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ప్రారంభించినున్నారని నాగరాజు తెలిపారు... యాత్ర సంబంధించి ఎటువంటి ఆటంకాలు అశుభాలు ఎదురుకాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం కొబ్బరికాయలు కొట్టి ప్రచార రథం ప్రారంభించినట్టు తెలిపారు. వారాహి యాత్ర ద్వారా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెను మార్పులు రావడం ఖాయమని జోశ్యం చెప్పారు.. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన రాష్ట్ర ప్రజలు జనసేనకు ఓటు వేసి జనసేన పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని నాగరాజు తెలిపారు వారాహి యాత్రకు సంఘీభావంగా పవనన్న బాట పేరుతో తాను కూడా దక్షిణ నియోజకవర్గంలో పర్యటన చేపడతామన్నారు. కార్యక్రమంలో దక్షిణ నియోజవర్గం సీనియర్ నాయకులు హరికృష్ణ, అరుణ, యజ్ఞశ్రీ, అంతోని, త్రినాధ్, రఘు, ప్రణీత్, ఎర్రంశెట్టి సురేష్, రాజు, గణేష్, అప్పారావు, గాజుల శ్రీను, సంతోష్,సన్నీ,రాజేష్,లలిత,మంగ వేణి, సునీత, కుమారి, దుర్గ, ఝాన్సీ, హేమలత, అలేఖ్య, జానకి,కృష్ణ,శ్రీను,నాయుడు, మనీ, రాజు, రాధాకృష్ణ, హరి, ప్రకాష్, రాము, సతీష్, బుజ్జి పెద్ద ఎత్తున జనసైనికులు వీర మహిళలు పవన్ కళ్యాణ్ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# గాయపడ్డ జనసైనికుడిని పరామర్శించిన జనసేన నాయకులు



ఆళ్ళగడ్డ ( జనస్వరం ) : ఉయ్యాలవాడ మండలం, కొండుపల్లె గ్రామానికి చెందిన క్రియాశీల జనసైనికుడు కుందవరం సతీష్ ప్రమాదంలో వెన్నుపూసకు బలమైన గాయం కారణంగా రెండు కాళ్లు చేతులు పనిచేయడం లేదు. సతీష్ ని ఆయన స్వగ్రామం కొండపల్లి గ్రామంలో ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించిన ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య. సతీష్ కుటుంబానికి మైలేరి మల్లయ్య జనసేన పార్టీ తరఫున ఆర్థిక సహాయం అందిస్తామని తెలియజేశారు. సతీష్ ను పరామర్శించిన జనసేన నాయకులు ఆకుల సురేంద్ర, వెంకటసుబ్బయ్య, రాజారాం, ఆంజనేయులు, నాగేంద్ర, గుర్రప్ప, చైతన్య, ప్రతాప్, పవన్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లిలో 75 రోజుకు చేరుకున్న జనం కోసమే జనసేన పాదయాత్ర

**మదనపల్లి ( జనస్వరం ) :** మదనపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం లక్ష్యంగా నేను మదనపల్లె రూరల్ కాశీరావుపేట నందు ఉన్న ఆంజనేయస్వామి గుడి దగ్గర నుంచి ప్రారంభించిన జనం కోసమే జనసేన పాదయాత్ర ఈరోజు తో 75 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జనసేన పార్టీ చంద్ర కాలనీ నాయకులు అప్సర్, శమీ ఆధ్వర్యంలో 75 రోజులకు పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొని పాదయాత్ర ఇంటింటికి జనసేన సిద్ధాంతాలు తెలియజేయడం జరిగింది. గడచిన 75 రోజులుగా మదనపల్లి నియోజకవర్గంలోని ముఖ్యంగా మదనపల్లి రూరల్ ప్రాంతంలోని పల్లెలన్నీ తిరిగి ఆ పల్లెల సమస్యలు ఆయా సచివాలయాల్లో మండల ఆఫీసులో కుంకివారిపల్లి రోడ్డు సమస్య గురించి పంచాయతీరాజ్ అధికారులు గానీ సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు గాని ఎన్నో సమస్యలపై వినతులిచ్చి మేము ఈ జనం కోసమే జనసేన పాదయాత్రలో ఎత్తి చూపిన సమస్యలు ఎన్నో పరిష్కరించబడ్డాయి. ఇంకెన్నో అధికారుల దృష్టి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి దీనిపైన మరింత స్థాయిలో ఉద్యమం చేసే విధంగా మా కార్యాచరణ చేపట్టబోతున్నామని అన్నారు. మదనపల్లి మున్సిపాలిటీ బికేపల్లి సంబంధించి కాలువలు రోడ్లు తాగునీటి వ్యవస్థలేనందున దాని గురించి కూడా సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అలాగే మున్సిపాలిటీ స్పందన కార్యక్రమంలో కమిషనర్ గారికి కూడా ఈ సమస్యల గురించి వినతిపత్రం అందజేసి 20 రోజుల్లోగా తగు చర్యలు తీసుకోకపోతే కచ్చితంగా నిరసన దీక్షలు చేపడతామని కూడా తెలియజేయడం అందరికి విదితమే అలాగే ఈ



75 రోజుల్లో ఎంతోమంది ముఖ్యంగా ఒంటరి మహిళలకు వృద్ధులకు వికలాంగులకు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ 75 రోజుల జనం కోసమే జనసేన పాదయాత్రకు సహకరించి పాదయాత్రలో పాల్గొన్న ప్రతి జన సైనికుడికి వీర మహిళలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. అలాగే మదనపల్లి నియోజకవర్గ ప్రజలకు వాళ్ళు చూపించిన ఆధార అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ఈ పాదయాత్రనిలాగే మదనపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లే వరకు ప్రజల తరఫున పోరాడి పూర్తి చేస్తానని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రామ్మూర్తి, సిద్దయ్య, సుభాష్, దిసుజా, శ్రీనాథ్, పవన్, నరేష్, ఆయాజ్, జాఫర్, జనసేన పార్టీ వీర మహిళలు మల్లికా, శోభ, రూప, సునీత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## వారాహి రాకకు జేజేలు : ఏపీ శివయ్య

**చిత్తూరు ( జనస్వరం ) :** జనసేన పార్టీ చిత్తూరు ఉమ్మడి జిల్లాల కార్యదర్శి ఏపీ శివయ్య జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు ఎన్నికల శంకర వానికి నాందిగా వారాహి వాహనంపై ప్రచారానికి శ్రీకారం చుట్టిన విష్యం తెలిసిందే. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతట జనసైనికులు మెగా ఫ్యామిలీ అభిమానులు జేజేలు పలుకుతూ ఎదురుచూస్తున్నారని చిత్తూరు ఉమ్మడి జిల్లాల కార్యదర్శి ఏపీ శివయ్య ఓ



పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ బలోపేతం దిశగా ఎన్నికల దృష్టితో కాకుండా ఏడాది పొడవున జనసైనికుల సహకారంతో ఎల్లప్పుడూ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అధినేత ఆశయాలకు అనుగుణంగా ప్రజల సమస్యలను ఎలుగెత్తి చాటుతున్నామని ఆయన అన్నారు. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అధినేత ఆశయాలకు అనుగుణంగా ప్రజల సమస్యలను ఎలుగెత్తి చాటుతున్నామని ఆయన అన్నారు. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అధినేత ఆశయాలకు అనుగుణంగా ప్రజల సమస్యలను ఎలుగెత్తి చాటుతున్నామని ఆయన అన్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలోని అన్ని మండలాల, గ్రామాలు, బూత స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను విరివిగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇందుకోసం ఆయా స్థాయిలో నాయకులు పరస్పర సహకారాన్ని అందిస్తూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్న నాయకులకు, జన సైనికులకు ఆయన ఆ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## వారాహి యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన బొబ్బేపల్లి సురేష్ నాయుడు

**సర్వేపల్లి ( జనస్వరం ) :** బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ ఈనెల 14వ తారీకు మా అధినేత పవన్ కళ్యాణ్ గారు రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా షణ్ముఖ వ్యూహంలో భాగంగా ఆయన చేపట్టబోయే వారాహి యాత్రకు సంబంధించి పోస్టర్ ను ఈరోజు సర్వేపల్లి నియోజకవర్గంలో ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఏదైతే రాష్ట్ర అభివృద్ధి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో వారాహి యాత్ర మొదలవుతుంది అనే విషయం తెలియగానే రాష్ట్ర వైసిపి ఉభయగోదావరి జిల్లాలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు మంత్రులనీ ప్రజలు వీళ్లేదో ఉద్ధరిస్తారని వీళ్ళకి ఓట్లేసి గెలిపిస్తే



వీళ్ళకిచ్చిన పదవులని వీళ్ళని నమ్మిన ప్రజలని మోసం చేస్తూ పవన్ కళ్యాణ్ గారిని దూషించడమే వీళ్ళ లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే మా అధినేత పవన్ కళ్యాణ్ గారు ఈ యాత్రలో భాగంగా ఆయన ఏదైతే నాలుగు సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వీళ్ళు చేసిన అభివృద్ధి ఏంది? రాజధాని ఎక్కడ పెరిగిన కరెంట్ బిల్లులు పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు అదేవిధంగా ఎక్కడ కూడా నాలుగు సంవత్సరాలు పాటు రాష్ట్రం అభివృద్ధి చెందిన దాఖలాలు నామమాత్రపు మంత్రులు నామమాత్రపు పరిపాలన తప్ప ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎక్కడ కూడా పరిపాలన కొనసాగించిన దాఖలు లేవు. వీటన్నిటి పై జనసేనని గళం వినిపించబోతుంది అనేటువంటి విషయాన్ని పసిగట్టి వీళ్ళు ఇష్టానుసారంగా మాట్లాడే విధంగా ప్రవర్తిస్తున్నారు. వీళ్ళకి రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పి విళ్ళని ఇంటికి పరిమితం చేస్తారని చెప్పి ఈరోజు మీడియా పూర్వకంగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పినిశెట్టి మల్లికార్జున్, రహీం, శీనయ్య, సుధాకర్, వెంకయ్య, శ్రీహరి, చిన్న, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి RTC కాంప్లెక్స్ ను సమస్యల వలయంగా మార్చేసిన వైసిపి ప్రభుత్వం

**బొబ్బిలి ( జనస్వరం ) :** జనసేన నాయకులతో కలిసి బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ ని సందర్శించిన బాబు పాలూరు. కాంప్లెక్స్ యొక్క ఇంచార్జ్ తో మాట్లాడి బొబ్బిలిలో నిత్యం 5 వేల పైచిలుకు ప్రజలు ప్రయాణం చేస్తూ ఉంటారు. పేదవాడి విమానం ఈ RTC బస్సు కదా, అటువంటిది కనీస మౌలిక వసతులు లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. అలాగే ప్రయాణికులు కూర్చోడానికి కుర్చీలు కూడా లేవని, అస్సలు ఆర్టీసీ కాంప్లెక్స్ లో కరెంటు లేకపోవడం ఏంటని కనీసం సోలార్ పెట్టి ఒక రెండు, మూడు లైట్స్ అయినా రాత్రి పూట వెలిగించి ప్రయాణికులకు వెలుగును ప్రసాదించండని, కూర్చోవడానికి విరిగిపోయిన కుర్చీలు, కాంప్లెక్స్ మొత్తానికి కేవలం 4 ఫ్యాన్స్



ఏంటని, త్రాగు నీరు సదుపాయం లేకపోవడమేంటని, టాయిలెట్స్ లేక మహిళలు నానా అవస్థలు పడుతున్నారని, ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ ని మూసేసి ప్రయివేట్ టాయిలెట్స్ ఉపయోగించమని చెప్తున్నారని, అవి కూడా కనీసం పరిశుభ్రతగా ఉండాలి కదా అని దుమ్మెత్తారు, కాంప్లెక్స్ ఆవరణం మొత్తం అపరిశుభ్రతగా ఉందని ఇలా అయితే ప్రయాణికులు ఎదో ఒక రోగం బారిన పడకుండా ఎలా ఉంటారని అన్నారు. విజయనగరం జిల్లాలో 2వ అతిపెద్ద నగరమైన బొబ్బిలిలో RTC కాంప్లెక్స్ దుస్థితి ఏంటని నిలదీశారు. కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న మొత్తం 38 షాప్స్ ఉన్నాయి వాటి నుండి నెలకి 5లక్షలు పైనే ఆదాయం వస్తుంది. మరి ఇదంతా ఎక్కడికి పోతుందని, ఆ డబ్బులతో ఆర్టీసీ కాంప్లెక్స్ ని పరిశుభ్రంగా మరియు ప్రయాణికులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించొచ్చు అని తెలియజేసి దీనిపై ఒక వినతి పత్రం అందించారు.

## ప్రజా సమస్యల బాట పట్టిన ఏలూరు జనసేన

**ఏలూరు ( జనస్వరం ) :** జనసేన పార్టీ ప్రజా సమస్యల బాట పట్టింది.. జనసేన పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా శనివారం 19వ డివిజన్ కొత్తూరు ఇందిరమ్మ కాలనీ లో జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో జన సైనికులు పాదయాత్ర నిర్వహించారు.. ఈ సందర్భంగా కాలనీలోని రోడ్లను, డ్రైనేజీలను, వీధిలైట్లను పరిశీలించారు.. కాలనీలో గ్రావెల్ రోడ్లన్నీ గుంతలు పడి, ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు జనసేన నాయకులకు వివరించారు.. అదేవిధంగా వీధిలైట్లు వెలగడం లేదని, చీకటి పడితే ఇక్కడ పార్కు కోసం కేటాయించిన స్థలం మందు బాబులకు అడ్డాగా మారిందని, కల్వర్టులపై నిర్మించిన వంతెనలు నాసిరకం గా నిర్మాణం చేయడంతో కలవద్దు వంతెనలపై వేసిన స్లాబ్లు లు పగిలిపోయి పాదచారులకు ప్రమాదకరంగా మారాయని వాసులు వివరించారు.. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడుతూ ఏలూరు మండలానికి రూ.50 కోట్ల రూపాయలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులు మంజూరయ్యాయని, ఆ నిధులతో చేపట్టిన పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని, చేసిన పనులకు బిల్లులు రాక కాంట్రాక్టర్ లు పనులు మధ్యలో వదిలేసారని అన్నారు.. కాలనీలో ఓ.హెచ్.ఆర్ ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదన చేశారని, ట్యాంక్ నిర్మాణం జరగకపోవడంతో కాలనీలో ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

